

పొద్దుట వచ్చిన పేపరు చేతిలోకి తీసుకున్నా. ఇంకా హెడ్‌లైన్స్ చదవటమన్నా కాలేదు.

“అమ్మా! అమ్మా! మరేమోనే, బీరువాలోనే ఈ పెన్ దొరికిం దమ్మా నాకు” గబగబా బుజాలు కుదుపుతూ ఒక్కసారిగా మీదపడినంత పని చేసింది ఏడేళ్ళ సుశీ.

దాని మాటలకి నాకు నవ్వు వచ్చింది. “అవు నమ్మా! మన వస్తువులు మన ఇంట్లో మనకే దొరుకు తాయి!” అన్నా, పేపర్లోంచి తలతియ్యకుండానే.

“ఇది పాత పెన్నులాగే ఉందిగదే? నే రాసుకునేం దుకు తీసుకుంటానే?” చెవుదగ్గిర కందిరీగలా రొద చెయ్యటం మొదలుపెట్టింది.

“అబ్బబ్బ! ఏంపెన్నే అది? చూడనీ” అని చేతులు వెనక్కి జాపి పెన్ను సుశీ చేతులోంచి తీసుకున్నా. ఎర్రనిపెన్ గోల్డ్‌క్యాప్‌తో కొట్టవచ్చినట్టు కనిపించింది. ఒక్కక్షణం నా దృష్టి దానిమీదే నిశ్చలంగా నిలిచిపోయింది. నా హృదయ మేదో అనిర్వచనీయ మయిన బాధతో మెలితిరిగినట్లయింది. మనసు మూగవోయినట్లనిపించింది.


“రాణీ! ఎప్పుడైనా నీ ప్రియాతిప్రియమయిన బిడ్డ ఈ పెన్నుచూసి, ఇవ్వమని అడుగుతే ఇచ్చేస్తావా? ఇవ్వకేం? ఇచ్చేస్తే నన్ను మర్చిపోతావేమో?” జాలితో కూడిన తియ్యనికంఠం పెన్నులోంచి ప్రశ్నిస్తున్న ట్లనిపించింది.

“ఏమిటమ్మా? అట్లా చూస్తావు దానివంక. పాత పెన్నేగా” సుశీ కంఠంలో విసుగు ధ్వనించింది.

“పోన్లే అమ్మా! ఇవ్వకపోతే. మహా గొప్ప చేస్తున్నావు. దీనిమూలంగా మా బొమ్మలపెళ్ళి ఆలస్యమై పోతోంది. ఇంతకంటె మంచి పెన్ను నాన్నగారిచే కొనిపించుకోకపోతే అప్పుడు చూడు?” అంటూ బుంగమూతి పెట్టుకుని పరుగుతీస్తూ వెళ్ళిపోయింది బొమ్మల పెళ్ళివైపు.

మనస్సంతా నీరసపడినట్లయింది. కొంచెంసేపు విశ్రాంతిగా పడుకోవాలనిపించి, గదిలోకి వెళ్ళి పరుపు మీద వాలా. కళ్ళు వాల్చినంతటనే మూతలు పడి నట్లయ్యాయి. కళ్ళముందు సినిమా రీల్సు తిరుగుతున్నట్లు దృశ్యాలు.

* * *





అప్పుడు నాకు ఆరో సంవత్సరం. మా బాబు, నేను పెరటిలో జామిచెట్టు క్రింద మట్టితో బొమ్మరిల్లు కడుతున్నాము. బంకమట్టితో చేతులవరకు అట్టు కట్టిపోయింది. మొహమంతా చెమట బిందువులు నిలిచాయి. రెండు జళ్ళ రిబ్బన్లూ గాలికి ఎగురుతూ, మూతిమీద పడుతుంటే, మోచేతులతో వెనక్కి తోసుకుంటూ, మోకాలిమీదనున్న గౌనుతో మొహంమీది చెమట అద్దుకుంటున్నా. ఇంతలో మా నాన్నగారు హడావిడిగా మా దగ్గరకు వచ్చారు. పక్కనే ఇంకొక కొత్త మనిషి కూడా ఉన్నాడు

మా నాన్నగారిని చూసేటప్పటికి మా ప్రాణాలు కాస్త పైకెగిరిపోయాయి.

"ఓరి భగవంతుడా! ఇవాళ కోర్టుకి సెలవయినా, పొలానికి వెడతానన్నారుకదా అని ఆయన చెయ్యమన్న లెక్కలుకూడా చెయ్యకుండా మేమిలా మట్టిలో పడి ఇల్లు కడుతున్నాం సాయంత్రంవరకు ఆటలకు ఏలాంటి విఘ్నం కలుగదనుకున్నాం, కానీ ఇంతలోనే ఆయన వచ్చేస్తారని మాకుమటుకు ఏం తెలుసు? ఇంక ఇవాళ వీపులు వాఛయిపోతాయి కాబోలురా దేవుడా?" అనుకుంటున్నాం మనసులో.

నాన్నగారిని చూడగానే ఇద్దరం అటెన్షన్‌లో నిలబడ్డట్లుగా కొయ్యల్లాగా నుంచున్నాం. ఇంతలో మట్టి చేతులు సంగతి గుర్తొచ్చి, రెండుచేతులూ వెనక దాచేసుకున్నా. చెమట మొహం మీదనించి ఉప్పగా నోట్లోకి జారుతోంది. శరీరమంతా చలి జ్వరం వచ్చినట్లుగా వణికిపోతోంది

ఏ నిమిషంలో ఎవరి వీపులు 'ఛళ్' మంటాయో నని దిక్కుమొహం వేసుకుని మా నాన్నగారివంక చూడలేక చూస్తున్నాం.

ఇంతలో మా తమ్ముడు 'బేర్'మంటూ ఏడుపు మొదలుపెట్టాడు ఒకవేళ తగలబోయే దెబ్బలు ముందుగానే ఏడిస్తే పోతాయి తగ్గవచ్చని వాడి ఊహ కాబోలు

వాడి ఏడుపు చూసేటప్పటికి నా ఒళ్ళు మండిపోయింది. "వెధవ! ఏడ్చి, దెబ్బలు తప్పించుకుని అంతా నామీదకు తోసేస్తాడు కాబోలు"అని నాకు క్రోధం పుట్టుకొచ్చింది. అంతవరకూ నా ల్లో ఉన్న భయం మరిపోయి

మా నాన్నగారివంక చూస్తూ, ఆత్మ సంరక్షణార్థం "అదికాదు నాన్నా, మరే......వీడు— ఈ బాబిగాడేమో.......మరి, మట్టి కలిపి..... నన్ను.. .. ఇల్లు కట్టిపెట్టమన్నాడు. మరేమో........ అందుకని...."

తరువాతి మాటలు మా నాన్నగారి నవ్వుమొహం చూసి నా నోట్లోనే ఆగిపోయాయి.

పేరారున కురుస్తుందనుకున్న, వర్షం గాలికి తేలిపోయినట్లుగా, విమానంమోత మోగుతాయనుకున్న మా వీపులు శాంతించాయి. ఆశ్చర్యంగా ఆయన వంక చూస్తూ ఉండిపోయా. దెబ్బల మాట మర్చిపోయి, ఆయన ఎందుకు నవ్వుతున్నారా అని నా మనసు కారణాన్వేషణకి పరిగెత్తింది.


వెంటనే నాకు అర్థమయిపోయింది. మా తమ్ముడి దొంగ ఏడుపు, నా అబద్ధపు సంజాయిషి చూసేటప్పటికి ఆయనకి బాల్య క్రీడల్లోని ఆనందం అర్థమయి ఉండాలి! పట్టుపడిన దొంగలమల్లే ఆయనకి నిజం తెల్సిపోయిందికదా అని నాకు సిగ్గు వేసింది. వెంటనే నా పరిస్థితికి నవ్వు కూడా వచ్చి, నెమ్మదిగా తల వంచుకున్నా.

ఇంతలో పక్కనున్న పెద్దమనిషి హెచ్చరికతో మా నాన్నగారు ఖంగారుగా, "అమ్మా! రాణీ! ఆయన లేడూ?... ..ఆయనేనమ్మా! మీ స్కూలుకి వెళ్ళే దోవలో ఆ సిమెంటు అరుగుల ఇల్లాయన అదేనమ్మా! నువ్వు మాంత్రికుడంటావే ఆయనే! నిన్ను ఒకసారి చూడాలంటున్నాడుట. ఒకసారి వెళ్ళి వద్దాము వస్తావా?" అన్నారు

ఈ సందడిలో మా బాబిగాడు నెమ్మదిగా ఇంట్లోకి జారుకున్నాడు. మా నాన్నగారు తిరిగి హెచ్చరింపుగా ఆజ్ఞాపించారు. "రామ్మా! వెడదాం కాళ్ళూ, చేతులు కడుక్కు రా"

నేను నెమ్మదిగా, "నేను రాను నాకు భయం" అన్నా గుండె దడదడలాడుతుండగా ...

"అది కాదమ్మా! ... ... ... ఉందట. అందుకని నిన్ను ... ... ... వాసి ... ... ... ... "




చవనామృతము (Elixir-De-Chavana)
అందరూ వాడదగిన టానిక్కు




బాలరక్ష
పిల్లల ఆరోగ్యమునకు.
కోరువారికి సూచీ పత్రములు పంపుదుము.

స్టాకిస్టులు కావలెను.
లక్ష్మీనారాయణ కంపెనీ,
కాకినాడ




పౌడర్లలోకెల్ల మేలైనది




రాజా టాల్కం పౌడరు
మంచి సువాసనగలది
మణ్యాం & కంపెనీ, బెంగుళూరు-20.

(క్రింద చోట్ల యందు లభించును)
బెజవాడ వెంకన్న & సన్సు, రాజమండ్రి. * పువ్వాడ పుల్లయ్య & సన్సు, విజయవాడ. * రామా ఏజెన్సీస్, నెల్లూరు. * రవి & కంపెనీ, 5వ, బందరువీథి మద్రాసు-1. * సిటీ ఎంపోరియం, మాణిక్యమందిర్, కాకినాడ.

# మాంత్రికుడు

ఇంక మా నాన్నగారికి ఎదురుచెప్పే ధైర్యం లేకపోయింది. అదీకాక, ఆయన కూడా వస్తానంటున్నారుకదా అని, కాళ్ళు, చేతులు కడగటానికి బావి దగ్గరకి వెళ్ళా.

"అంతా నిమిషాలమీద ఉందిటండీ. మనం ఎంత తొందరగా వెడితే అంత మంచిది" అంటున్నాడు పక్కనున్న కొత్తమనిషి. నాకు అర్థంకాలా? పది నిముషాలమీద ఉందో.

మా నాన్నగారి త్వరగా కానివ్వమన్న హెచ్చరికతో, త్వర త్వరగా కాళ్ళు కడగటం మొదలుపెట్టా. కానీ, ఎంతకీ ఆ మట్టి వదలందే! ఎట్లాగో సగం మట్టి వదలగా సగం చేతినే వదిలేసి గౌనుతో తుడుచుకుంటూ నాన్నగారి దగ్గరకు పరుగుతీశా.

ఇంతలో పక్కనున్నాయన రిక్షా తీసుకువచ్చాడు. నాన్నగారు నన్ను ఒళ్ళో కూర్చోబెట్టుకున్నారు. కొత్తాయన కూడా ఎక్కింతరువాత రిక్షా బయల్దేరింది. నా ఆలోచనలు కూడా పరుగులు తీస్తున్నాయి. ఆ మాంత్రికుడంటేనే నాకు చచ్చే భయం. ఆ ఆకారం గుర్తుకొచ్చేటప్పటికి ఒళ్ళు జలదరించింది మళ్ళీ అవాళ్టికి మళ్ళే ఎత్తుకుంటాడేమోనన్న ఆలోచన రాగానే మా నాన్నగారిని గట్టిగా పట్టుకుని కూర్చున్నా. రిక్షా సిమెంటు రోడ్డుమీద కొచ్చింది.

* * *

ఐదు నిమిషాలలో రిక్షా సిమెంటు అరుగుల ఇంటిముందు ఆగింది. నేను భయంగా మా నాన్నగారివంక చూశా. "ఏం భయంలేదు" అన్నట్లుగా నాన్నగారు నా వీపు నిమిరి, ఎత్తుకుని కిందికి దించారు.

ఇంటి తలుపులు తీసే ఉన్నాయి. సావిడికి పక్కగా ఉన్న ఒక గదిలోకి ఆ మనిషి దారి తీశాడు. నాన్నగారు ఆయ న్ననుసరించారు నా చేతిని పుచ్చుకుని.

ఆ గదిలో గోడవారగా మంచంమీద కంఠంవరకు తెల్లని దుప్పటి కప్పుకుని, మాంత్రికుడు పడుకుని ఉన్నాడు. తైల సంస్కారహీనమయిన జుట్టు అట్ట కట్టుకుని, దుబ్బలాగావుంది. పెరిగిన మీసాలు, గడ్డాల మధ్యలో నోరు కన్పించకుండా పోయింది. శుష్కించిన మొహం, లోతుకుపోయిన కనులు, బోషాణం లాంటి ముక్కు భయంగొలుపుతున్నాయి. కళ్ళు మూసుకుని, చేతులు నిస్సారంగా పక్కలకు పడి ఉన్నాయి. ఒక కుర్చీలో డాక్టరు కావచ్చు. మెడలో స్టెతస్కోపుతో సిరంజిలోనికి మందు ఎక్కిస్తున్నాడు. మంచానికి తలవైపున ఒక నడి వయస్సావిడ—బహుశా పనిచేసే మనిషయి ఉండవచ్చు విసరుతూ నిలబడిఉంది.

మానాన్నతో వచ్చి నాయన ఒక కుర్చీ తెచ్చివేసి నాన్నగారిని కూర్చోమన్నాడు. నన్ను వడిలో కూర్చోపెట్టుకుని నాన్నగారు కూర్చున్నారు.

నాకంతా అయోమయంగా ఉంది. మంచంవైపు చూస్తుంటే మరీ భయమేస్తోంది. గది నలువైపులా పరికించటం మొదలుపెట్టా. మంచానికి కాళ్ళవైపున స్టాండుమీద నాలుగైదు గులాబీరంగు గౌన్లు చక్కగా మడతపెట్టివేసి ఉన్నాయి. ఒక సందిలోంచి పలక తొంగి చూస్తోంది. గదిలో ఒక మూలగా పిల్ల

కెక్కి ఊగే కొయ్యగుర్రం దుమ్ము కొట్టుకుని ఉన్నది

గోడమీదనున్న ఫోటోలో ఒక చిన్నపాప, బహుశా నాలుగు సంవత్సరాలుండవచ్చు. గుర్రంమీద కూర్చుని నవ్వుతూ చూస్తోంది. పెద్ద కిటికీలలో కించి చల్లని గాలి వీస్తోంది. పెరటివైపునున్న కిటికీలోంచి గులాబి చెట్టున పూసిన పువ్వులు గాలికి ఊగుతూ, రివ్వున గాలివేసినప్పుడు కిటికీ చువ్వల్లోంచి లోని కొకమారు తొంగిచూసి, బయటికి పోతున్నాయి. దానికి కొంచెం దూరంలో రంగు రంగుల చంద్రకాంత చెట్లు వరుసలుగా ఉన్నాయ్.

డాక్టరుగారు మాంత్రికుడి చేతిమీద ఇంజక్షను ఇచ్చి, నిశ్శబ్దంగా రోగివంక చూస్తూ నాడి పరీక్షిస్తున్నారు. పక్కనున్నాయన అడిగినదానికి జవాబుగా, "ఇంకొక పావుగంటలో తెలివి రావచ్చు" అని డాక్టరు సమాధాన మిచ్చారు.

నా కేమీ తోచక ఫోటోలోని పాప ఇంట్లో ఎక్కడన్నా కనిపిస్తుందేమోనని తొంగిచూస్తున్నా. ఎక్కడా మనుషులున్న అలికిడే లేదు. నిశ్శబ్దం తాండవిస్తోంది. అందరి దృష్టులు మాంత్రికుడిమీద కేంద్రీకృతమై ఉన్నాయి.

పది నిముషాలు గడిచాయి. మాంత్రికుడిలో చలనం ఏర్పడింది. పక్కనున్న చేయి తీసి నెమ్మదిగా గుండెలమీద పెట్టుకున్నాడు. నూతిలోంచి వచ్చిన శబ్దంలాగా 'పాప' అన్న మూలుగు వినిపించింది. నేను ప్రశ్నార్థకంగా మా నాన్నగారివైపు చూశా. ఆయన కళ్ళు నీళ్ళతో నిండి, పొంగిపోయే నదుల్లాగా ఉన్నాయి. ఆయన నా చూపును గ్రహించి, నన్ను మరింతగా తన ఒడిలోకి లాక్కున్నారు.

ఇంతలో మాంత్రికుడు అతి కష్టంమీద కళ్ళు తెరిచాడు. పక్కనున్నాయన అతనిమీదకి వంగి, "పాప వచ్చింది" అన్నాడు. కానీ, అతను అదేం అర్థంకానట్లు పిచ్చిగా చూశాడు. పక్కాయన ఆ మాటనే నాలుగుసార్లు గట్టిగా చెప్పాడు. వెంటనే మాంత్రికుడి నిస్సార నేత్రాలు వెయ్యి టార్చిలైట్ల కాంతిని ఒకేసారి తమలో నింపుకున్నాయి. బలహీనమయిన కళ్ళు విశాలమవటానికి ప్రయత్నించాయి. నెమ్మదిగా నోటితో గొణగటం మొదలు పెట్టాడు. ఆ గొణుగుడు మాటరూపం దాల్చి "పాప, పాప" అని వినిపించింది.

డాక్టరు సంజ్ఞచేసిన మీదట మా నాన్న నన్ను ఎత్తుకుని మాంత్రికుడికి కనపడేటట్లుగా నుంచున్నారు. వెతుకుతున్నట్లున్న మాంత్రికుడి చూపులు నామీద నిలిచాయి. అతనిమొహం నెమ్మదిగా వికసించింది. ప్రేమమయమైన నవ్వు పెదిమలమీద నిలిచింది. అతి నెమ్మదిగా చేతులు రెండూ నావైపు జాపటానికి ప్రయత్నించాడు. వాడిపోయిన తోటకూర కాడల్లాగా చేతులు ఇరుప్రక్కలకూ పడిపోయాయి.

తన నిస్సహాయతకి కాబోలు మాంత్రికుడి కళ్ళు జలజలా అశ్రువులు రాల్చాయి. నోటితో నెమ్మదిగా "పాప వచ్చింది. ఇంక చాలు. పాప వచ్చింది" అంటున్నాడు అస్పష్టంగా. నీళ్ళు నిండిన అతడి కళ్ళల్లో వెలుగు కదలాడుతున్నాయి. ఎందుకనో ఎప్పుడూ భయపడే ఆ మాంత్రికుడంటే నా కా క్షణంలో ఎనలేని జాలి కలిగింది. నాలోని భయం దూర తీరాలకు పరుగెత్తింది. అప్రయత్నంగా నాన్నగారి చంక నుండి జారి, అతని ప్రక్కన నుంచున్నా. మాంత్రికుణ్ణి అంత దగ్గర్నుంచి చూస్తుంటే వింతగా అనిపించింది.

మాంత్రికుడు కుడిచేతితో నెమ్మదిగా తడుపుతూ తలగడ క్రిందనించి ఒక అట్టపెట్టె బయటికి తీశాడు. ఒణుకుతున్న చేతులతో ఆ పెట్టె నా చేతుల్లో పెట్ట ప్రయత్నించాడు గానీ, చేతులు అందుకు తిరస్కరించాయి. డాక్టరు అతని భావం గ్రహించి నా చేతులు మాంత్రికుడి చేతుల్లో పెట్టాడు. అతను పెట్టెని నా చేతుల్లోపెట్టి, పెట్టెతో బాటు నా చేతులని గుండెలకి గట్టిగా అదుముకున్నాడు. తన్మయతతో మూసుకున్నట్లు అతని కళ్ళు మెరిశాయి. మొహం తృప్తితో నిండినట్లుంది. గుండెలమీదనించి చేతులు నోటి దగ్గిరకి తెచ్చి ముద్దులు కురిపించసాగాడు. ఒక్కసారిగా అతని మీసాలు నా చేతికి తగిలేసరికి నాలోని మాటు మణిగిన భయం వేయిరెట్లుగా విజృంభించింది. చేతులు గట్టిగా విదిలించుకుని పరుగెత్తి మా నాన్నగారి కాళ్ళు పెనవేసుకున్నా. నా చేతుల విసురుకి అట్టపెట్టె క్రిందపడి విడిపోయింది.

చక్కని గులాబిరంగు శాటిన్‌గౌను, ముద్దొచ్చేట్టున్న ఎర్రని గోల్డ్‌క్యాప్ పెన్, దానికి పక్కన సీల్ వేసిన కవరు పెట్టెనించి కిందపడ్డాయి. కాలి విసురుకు పెట్టెలోని గులాబిరేకులు చెల్లా చెదరుగా నలువైపులా ఎగిరిపోయాయి.

వెంటనే మాంత్రికుడి చేతులు అచేతనంగా ప్రక్కలకు పడిపోయాయి. కళ్ళు మూసుకుపోయాయి. మా నాన్నగారు డాక్టరువైపు చూశారు. ఆయన నిరాశగా పెదిమలు విరవటం కన్పించింది. నాన్నగారు నా చెయ్యి పుచ్చుకుని వెనుతిరిగారు. ఇంతలో డాక్టరు నా భుజంమీద చేయివేసి క్రింద పడినవన్నీ పెట్టెలో సర్ది, నా చేతి కందించారు. ఆ క్షణంలో ఆయన కళ్ళు కూడా తడిగా ఉన్నట్లనిపించాయి.

ఆ సాయంత్రం నేను మా నాన్నగారిదగ్గర కూర్చుని చదువుతుండగా, ప్రొద్దుటి కొత్తమనిషి వచ్చి, "అంతా అయిపోయింది. ఇప్పుడే ఒక గంట క్రితం" అనేసి వెళ్ళిపోయాడు.

నాన్నగారిచేతులు నా తలని నిమురుతున్నాయి. నా వీపుమీద టపటప కన్నీటిబొట్లు పడ్డాయి.

"భగవాన్! పగవాడికయినా అంతటి విషాదమయిన శిక్ష విధించకు. పొంగిపొరలే ప్రేమకు ఒక గమ్యం చూపించి, సార్థకం చెయ్యి ప్రభూ!" నాన్నగారి కంఠం మంద్ర గంభీర స్వరంలో ధ్వనించింది.

* * *

అవి నేను మూడో తరగతి చదివే రోజులు. మా స్కూలు ఇంటినించి రెండు ఫర్లాంగులపైగా దూరముండేది. మా తమ్ముడూ, నేనూ—రోజూ ఇద్దరం కలిసి ప్రొద్దుట, సాయంత్రం బడికి వెళ్ళి వస్తూండేవాళ్ళం. బడికి మెయిన్‌రోడ్డుమీదనించి దోవ ఉన్నా కూడా, దగ్గరవటంవలన సందులంబడి వెళ్ళేవాళ్ళం.

మే మా బడిలో కొత్తగా చేరటంవలన మొదట


'ఆంధ్రసచిత్రవారపత్రిక'లో
ప్రకటనలు మీవ్యాపారాభివృద్ధికి
తోడ్పడుతాయి

"హిస్ మాస్టర్స్ వాయిస్"
H. M. V.
క్రొత్తమోడలు రేడియోలు
పనిచేయుటలోను, శ్రావ్యములోను
శ్రేష్ఠమైనవి
"లిటిల్ నిప్పర్" AC/DC
మోడలు-5270 ధర రు. 250/-
"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"
మోడలు-5760 ధర రు. 350/-
"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డ్"
మోడలు-5761 ధర రు. 475/-
(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)
అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్ట్సు లులభించును
మాధవ & కో,
పార్కురోడ్ : విజయవాడ-1.

మీరు
ఉబ్బసముతో
బాధపడుతూ
ఉంటే
ఎఫాజోన్
వాడండి




తయారీ మరియు పంపకపు దారులు:
జె.ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ
JMEY-I-TEL

తోజా నాన్నగారు తీసుకువెళ్ళి, తీసుకువచ్చారు. రెండవనాడు పొద్దుటనే వేడి అన్నం తిని, సంచీలు భుజాలకి వేసుకుని బడికి బయల్దేరాము. పొక్కల వంతెనదాటి, కుంటి మేస్త్రింటిని అధిగమించి నాలుగు దోవలు కలిసే చోటికి వచ్చాము. సందు తిరువైపులా చూసుకుంటూ నెమ్మదిగా నడుస్తున్నాం. ఇంతలో నా దృష్టి హఠాత్తుగా ఎదుటనున్నసిమెంటు అరుగుల ఇంటిమీద పడింది. ఆ అరుగుమీదనున్న ఆకారాన్ని చూసేటప్పటికి నా కాళ్ళు వాటంతటవే ఆగిపోయాయి. భయం జరజరా నాశరీరంపై పాకి పోయింది. నెమ్మదిగా మా బాబుని చేతితో తడుముతూ, అటు చూడు మన్నట్లుగా సంజ్ఞ చేశా. వాడు ఒక క్షణం వేపు అటుచూసి, "ఏముందక్కడ" అన్నాడు అతి సహజంగా. నా డా ఆకారాన్ని చూసి అణుమాత్రంకూడా జంకకపోయేటప్పటికి నాకు చచ్చే ఆశ్చర్యమేసింది.

ఆరడుగుల పొడవు, మూడడుగుల చుట్టుకొలత, గిరజాలు తిరిగి మెడమీద పడుతున్న జుట్టు, ఎర్రటి జీరలు పారినకళ్ళు, గోపాణంలాంటిముక్కు, నోటిని కప్పేసిన మీసాల్కు,నుదుట కాల్చిన మచ్చ, గుండెల మీద దట్టంగా పెరిగిన జుట్టు, మాసిన పంచెతో ప్యాక్టరీగొట్టంలాంటి మనిషి అరుగుమీద నిలబడి పరధ్యాన్నంగా ఎటో చూస్తున్నాడు.

తటాలున అతని దృష్టి మామీద పడింది. ఆశ్చర్యంగా, అయోమయుంగా రెండు నిముషాలు మా వైపు చూశాడు. అంతే! అతనిమొహం సంతోషంతో నిండిపోయింది. చకచకా మెట్లుదిగి మావైపు నడుస్తున్నాడు. భయంతో నా శరీరం మొద్దుకట్టుకు పోయినట్లయింది. ఎలాగో తెలివి తెచ్చుకుని మా బాబు చేతిని లాగుతూ పరుగు మొదలుపెట్టా. కొంతదూరం తరువాత వెనుదిరిగిచూస్తే ఆ ఆకారం అలాగే రోడ్డు మధ్యన నిలబడి మావైపు చూస్తోంది. వెంబడించకుండా రక్షించాడురా బాబూ అనుకుని గబగబా నడిచి బడి చేరుకున్నాం

ఒరేయ్ బాబూ, ఆయన రాత్రి అత్తయ్య చెప్పిన కథలోని పాతాళ మాంత్రికుడులాగా లేడురా? నిజంగా ఆ మాంత్రికుడే మనఊరు వచ్చాడేమోరా?" అన్నానే మా తమ్ముడితో ఇంకా భయం వదలక

"అబ్బబ్బా! నీ కన్నీ భయాలే! మన మావయ్య మాత్రం అలా ఉండడేమిటి? మాంత్రికుడులేడూ, పింగినాదంలేదు. పద పద" అంటూ పెద్ద ఆరిందా లాగా వాడు నాకు సలహా చెప్పి, క్లాసుకి పరుగెత్తి పోయాడు. నన్నొక్కత్తెనే అంతగా భయభ్రాంతు రాలినిచేసిన ఆ ఆకారాన్ని తలుచుకుంటూ నెమ్మదిగా బడిఆవరణలోకి నడిచా.

పదిగంటలకి బడినించి తిరిగి వచ్చేటప్పుడు ఆ సిమెంటు అరుగు చూడగానే ప్రొద్దుటి ఆకారం జ్ఞప్తికి వచ్చాడు. ఉన్నాడో లేడోనని అటు చూసేసరికి కిటికీ దగ్గర నిలబడి ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నట్లుగా నిలబడి ఉన్నాడు. త్వర త్వరగా కొంత దూరం నడిచి వెనుతిరిగి చూస్తే ఆయ నక్కడే అరుగుమీద నుంచుని మావైపే చూస్తున్నాడు "ఇదేం పీడరా" భగవంతుడా అనుకుని ముందుకు సాగిపోయా.

మా దినచర్య దాదాపు రోజూ ఈవిధంగానే

# మాంత్రికుడు

జరిగిపోయేది. నేను ఆ మాంత్రికుణ్ణి గురించి చిలవలు పలవలు కల్పించి వర్ణిస్తుంటే, మా తరగతి వాళ్ళంతా అతి శ్రద్ధగా, ఆశ్చర్యంగా వింటూ ఉండేవాళ్ళు ఆ సమయంలో ఏనుగెక్కినంత సంబరపడిపోయేదాన్ని. ఈవిధంగా మాంత్రికుడి పేరు ఏమిటో మాలో ఒక్కరికీ తెలియదుగానీ, ఆయన మటుకు అందరికీ మాంత్రికుడయిపోయాడు.

రోజులు గడచిపోతున్నాయి. మేము రోజూ ఆ త్రోవనే వెళుతూండేవాళ్ళం. కానీ, నా భయం అణుమాత్రం కూడా తగ్గలా! ఆ ప్రాంతాన్ని సమీపించేసరికి కాళ్ళదడ, పక్కచూపులు, పరుగులాంటి నడక ప్రారంభమయ్యేవి.

నా భయం సంగతి ఇంట్లో తెలిసిన మొదటి రోజున గంగా భాగీరథీ సమానురాలగు మా అత్తయ్య "ఎవడే ఆ వెధవ? బడికెళ్ళే పిల్లల్ని భయపెడ్తాడు? పద! నేను వస్తా మీ వెంట. వాడి పని చెబుతాను" అంటూ మాతో బయల్దేరింది.

---

బట్టతల గురించి ఉపన్యాసం ఇస్తూ బట్టతల రావుబహద్దూర్ యిలా అన్నాడు: "అన్నింటి కన్నా ముఖ్యంగా బట్టతల అనేది చాలా నీటుగా శుభ్రంగా వుంటుంది. థేంక్యూ."

ఎస్. రాజారాం (ఉరట్ల)

---

తీరా నే నా ఇంటిని చూపించేసరికి, అంత వీరత్వం చూపిన ఆవిడ కాస్త జావలాగా అయిపోయింది.

"అమ్మడూ! ఈయననేనా? నే నింకెవరో అనుకున్నానమ్మా? భయం లేదులే ఆయనకి పిల్లలంటే ముద్దు. పాపం అందుకనే మీ వైపు చూస్తాడులా" అని సలహా చెప్పి, వెనుదిరిగింది.

"ఈ సలహాకేనా ఇంతదూరం వచ్చింది" అనిపించింది

మా నాన్నగారేమో "భయపడుతూ, నడిచి వెళ్ళడం ఎందుకు? రిక్షామీద పంపండి పిల్లల్ని" అని మా అమ్మకి ఆజ్ఞచేశారు. మాకు మటుకు రిక్షామీద ఇష్టముండేదికాదు. నడుస్తూ బడికి పోయేటప్పుడు ఉండే సంతోషము, రిక్షామీద ఉండదనిపించేది.

మా స్నేహితులంతా రోజూ నే నా మాంత్రికుణ్ణి గురించి చెప్పే వార్తలకోసం చెవులు నిక్కబొడుచుకుని ఎదురు చూస్తుండేవాళ్ళు. ఎవరన్నా నాతో పోట్లాట పెట్టుకున్నవాళ్ళు "నిన్నెలాగో ఆ మాంత్రికుడు ఎత్తుకు పోతాడులే! అప్పుడు గానీ నీ తిక్క కుదరదు" అనే వాళ్ళు కసిగా. ఆ మాట వినగానే నాకు కూడా ఒక్కక్షణం భయం వేసేది.

* * *

ఒక రోజున ఏడెనిమిది గులాబీలు గుత్తిగా పట్టుకుని బయట నిల్చుని ఉన్నాడు మాంత్రికుడు. నన్ను చూడగానే, "పాపా! పూలు ఇస్తా రా! ఇవన్నీ నీకే! దామ్మా తీసుకో" అని పిలిచాడు.

నే నాతని కంఠస్వరం వినటం అదే ప్రథమం. అదెక్కడి గొంతు! గులాబీల మెత్తదనంతో జలజల పారేటి సెలయేటి మృదువయిన గలగలవంటి ధ్వనితో కోకిల స్వరంలాగా వీణపాటలాంటి ఆ గొంతులోని మృదుత్వం, ఆత్మీయత, స్నేహం నన్ను పరవశురాల్ని చేశాయి.

"భగవాన్! నీ దెంత విచిత్ర సృష్టి! ఆ కంఠ మాధుర్యానికి తగిన రూపమేనా అది?" అనిపించింది.

వెళ్ళి పూలు తీసుకుందామని ఒక్క అడుగు ముందుకు వేశా. నవ్వుతున్న అతని మొహం మరింత భీకరంగా కన్పించింది. అంతే! బడివరకు ఒకటే పరుగు!

మరొక రోజు అందమయిన రబ్బరు బొమ్మతో నుంచుని నన్నాకర్షించాలనుకొనేవాడు. బొమ్మ చూస్తే ఆశగానే ఉండేది. మరి మనిషిమాటో, "ఆ బొమ్మ అక్కడపెట్టి ఇంట్లోకి వెళ్ళిపోకూడదూ? ఎంచక్కా తీసుకుని ఆడుకోవచ్చు" అనిపించేది.

మరోకసారి రెండు తాటాకు బొమ్మలు, కొబ్బరి ఆకులతో చేసినవి అతి చక్కగా ముస్తాబుచేసి "తీసుకో పాపా" అన్నట్లుగా చూపేవాడు. ఒకసారి రంగు రంగుల జపాను—గొడుకు ముందుకు జాపి తీసుకోమన్నట్లుగా సంజ్ఞ చేసేవాడు. ఈ విధంగా రోజు కొక రకమయిన, అందమయిన వస్తువులతో నన్నాకర్షించాలని ప్రయత్నించేవాడు.

కాని, నిర్భాగ్యురాలైన ఈ రాణి వాటిలో ఏ ఒక్క వస్తువును అంగీకరించినా ఆ నిర్భాగ్య ప్రేమోపహతుడు తన జీవితం సఫలమయినట్లు భావించేవాడని, దేవత ప్రత్యక్షమైనట్లు పొంగిపోయేవాడనీ, ఆనాడు తెలిసినా, ఏ దివ్య శక్తయినా తెలియజెప్పినా నాకు ఈనాడు ఇంత ఆవేదన ఉండేదిగాదు. గత జల సేతు బంధనం నిష్ఫలం.....!

ఒక ఉదయం రంగు రంగుల బెలూన్లు అన్నీ ఒక గుత్తిగా కట్టి, దారం పుచ్చుకుని గాలిలోకి ఎగురవేస్తుంటే తమాషాగా కన్పించింది. ఎగిరే బెలూన్ల వంకే చూస్తూ నడుస్తున్న కాలికి రాయి తగిలి బోర్లాపడిపోయాను. అతను బెలూన్లు వదిలేసి, లేవతీద్దామని ఖంగారుగా నావైపు రాబోయాడు. భయంతో నోట మాట రాలేదు. "వద్దు వద్దన్నట్లుగా" తల తిప్పా! అంతే బాధా పూరితమయిన వదనంతో గిరుక్కున వెనుతిరిగి జాలిగా మెట్లమీద నుంచుండిపోయాడు. కళ్ళనించి జలజలా రాలిపడిన అశ్రువులు చెక్కిళ్ళమీదకి జేరాయి.

ఏ ఒక్కరోజు మాంత్రికుడు కనపడకపోయినా, ఆరోజంతా ఏదో వెలితిగా ఉండేది. చూస్తేనే భయంవేసే ఆ భీకరాకారాన్ని చూడకపోతే ఎందుకింత అసంతృప్తి? అనుకునేదాన్ని. సమాధానం తెలిసేది కాదు. చూస్తే భయం! చూడకపోతే వెలితి! ఈవిధంగా మూడు నెలలు కాల ప్రవాహంలో కొట్టుకుపోయాయి.

ఒక రోజు—అదే ఆఖరురోజు. నా ఆరవ పుట్టిన

రోజా—మాంత్రికుణ్ణి అరుగుమీద చూడటం. ఆ ఇంటిముందుకు వచ్చేసరికి ఎటో చూస్తున్నవాడల్లా జాలి మొహంతో చేతులు జాపి, "రావా పాపా" అన్నట్లుగా చూస్తూ, రమ్మన్నట్లు తల ఊపుతున్నాడు అప్పటి ఆ భంగిమలో మాంత్రికుణ్ణి చూసేటప్పటికి నా కెందుకో ఫక్కుమని నవ్వు వచ్చింది. గలగలా నవ్వుతూ, "రాను, రాను" అన్నట్లు నా తల ఊపుతూ నడుస్తున్నా.

అంతే! మరుక్షణంలో మాంత్రికుడి చేతుల్లో కీలుబొమ్మనైపోయా. మొహమంతా ముద్దులతో నిండిపోతోంది. మీసాలు సూదుల్లాగా గుచ్చుకుంటున్నాయి. నా భయం రెట్టింపయింది. ఒక్కక్షణం "మాంత్రికుడివి......భయం ..... ఎత్తుకుపోతావు" అన్న మాటలు వెలువడ్డాయి. మరుక్షణం అంధకారం.

తిరిగి కళ్ళు తెరిచేటప్పటికి మా ఇంట్లో మంచం మీద నాన్నగారి వడిలో ఉన్నా. ఆ భీకరాకారం గుమ్మం దాటడం లీలగా కన్పించింది. అటు తరువా తెప్పుడూ ఆ సందు దోవమ్మట నడిచి వెళ్ళలేదు.

* * *

పది సంవత్సరాల తరువాత—ఒకరోజున మా నాన్నగారు సీలు చేసిన ఒక కవరు......అక్కడక్కడ చిన్న చిన్న బెజ్జాలు పడిఉంది తీసుకువచ్చి నా చేతికిచ్చారు.

"చూడమ్మా! మాంత్రికుడు గుర్తు ఉన్నాడా?" అన్నారు. "ఉన్నాడ"న్నట్లుగా తలూపా. మా నాన్నగారు ఇంకేమీ మాట్లాడకుండా "అది చదువు, రాణీ" అని చెప్పి వెళ్ళిపోయారు.

లోపల ఏడెనిమిది కాగితాలు గుండ్రటి అక్షరాలతో రాయబడి ఉన్నాయి.

"చిన్నారిపాపా! నా రాణీ,

నువ్వు ఒకనాటికి పెద్దదానివై, ఈ లేఖ చదువుతావని ఆశిస్తున్నా. నా ఈ నిర్భాగ్య చరిత్రను నీకు తెలియపర్చాలని నామనస్పెందుకో తహతహలాడ్తోంది. చదివిన తరువాత ఈ నిర్భాగ్యునిపై జాలి కలిగితే ఒక్క కన్నీటిబొట్టు విడు. దానికోసమే ఏ లోకంలోనున్నా, నా ఆత్మ చంద్రునికై చకోరిలాగా ఎదురుచూస్తూ ఉంటుంది.

నే నింక ఎక్కువ రోజులు జీవించనని తెలుసు. అందువలననే, నా ఈ దుఃఖగాథ పరమాత్మీయమైన ప్రాణికి చెప్పుకోవాలనుంది.

మాది ఇక్కడకు దగ్గిరలోనున్న పెదపాడుగ్రామం. నే నొక్కడ్నే అవటంవలన నా మాట సుగ్రీవాజ్ఞగా చెల్లేది. అతి గారాబంతో పెరిగినా, చదువులో చురుకుగానే ఉండేవాడిని. అవి బి. ఏ. చదువుతున్న రోజులు. జీవితంయౌవన ప్రాంగణంలో అడుగు పెట్టింది. ఏవేవో మధురమయిన కోర్కెలు నాలో అస్పష్టంగా కదులాడుతుండేవి. మా ఇంటి పక్కనున్న సుభద్ర నా కోర్కెలకి ఒక రూపాన్నిచ్చింది పచ్చగా దబ్బపండు ఛాయతో పెద్ద కళ్ళతో, చక్కని వంపు తిరిగిన నాసికాగ్రం, త్రాచుపాములాంటి నల్లని పొడవైన జడతో, పరికిణీ, ఓణీ ధరించి, వయ్యారంగా బిందె చంకన బెట్టుకుని చెరువుకి నీళ్ళకి వెడుతూ దర్శన మిచ్చేది. నా మనసుతోబాటు శరీరం కూడా చెరువుదాకా ఆమెని వెంబడించేది. నా ప్రణయానికి ఆమె అంగీకారం కూడా లభించింది!

ఇక్కడ నన్ను గురించి ఒక విషయం చెప్పుకోవాల్సిఉంది. నా రూపం నాకే భీకరంగా కనిపించేది. ఇంక ఇతరులు "అందగాడు" అనుకోవాలని నే నెలా ఆశిస్తాను? నా స్నేహితులంతా 'ఒరేయ్ నవ మన్మథా' అంటూ హేళన చేసేవాళ్ళు. నేనెంత కురూపినైనా నా తలిదండ్రులకి నవ మన్మథుడి వలెనే కన్పించేవాడినేమో! ఆ మాతృ—పితృప్రేమ వాత్సల్యాలే లేకపోతే ఈ లోకమంతా సహారా ఎడారిగా మారిపోదా రాణీ?

ఏది ఏమయినా సుభద్ర నా రూపాన్ని మోహించిందో, లేక నా ధనాన్ని చూశో తెలియదుగానీ, మా పెళ్ళిమటుకు నిర్విఘ్నంగా సాగిపోయింది.

చదువయిన తరవాత నాకు తాలూకాఫీసులో పని దొరికింది. అప్పుడే మే మీ ఊరు వచ్చి నీవు చూసిన ఇంట్లో కాపురం ప్రారంభించాము. మొదట్లో నేనంటే సుభద్ర అతి ప్రేమ కనబరిచేది రాను రాను ఆమెలో నిర్లక్ష్యము, ముభావము ఎక్కువయ్యాయి. తరచుగా ఆమెని సినిమాలకి తీసుకు వెళ్ళేవాడిని 'వెనకనించి సన్నగా "కాకి ముక్కుకి దొండపండు" 'నవ మన్మథుడు..' ఇలా ఏవేవో వ్యంగ్యం విమర్శలు పకపకలతో కల్సి వినిపిస్తూండేవి. ఆ క్షణంలో సుభద్ర మొహంలోకి చూడలేక పోయేవాడిని క్షణమాత్రం పశ్చాత్తాప పడేవాడిని. నా వలనేకదా ఆమె కీ అవమానం అని బాధపడేవాడిని, నిజంగా అది నాకే ఎక్కువ బాధాకరమయినా!


కానీ సుభద్ర మొహంలోకి చూస్తే నా కివేమీ గుర్తుండేవికాదు. అటువంటి ఆకర్షణ ఆమెది! కాలగమనంతోబాటు ఆమెకి నేనంటే విముఖత పెరగజొచ్చింది.

రెండుసంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోయాయి ఇంతలో మా జీవితంలో అతి ముఖ్యమయిన సంఘటన ఒకటి జరిగింది. నా భార్య నిండు మనిషి అని తెల్సుకున్నాను. ఆమె ఎల్లప్పుడూ ఏదో తన్మయతలో మునిగినట్లుండేది. నా ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. సుభద్ర కాలు క్రింద పెడితే ఆమె గర్భంలోని నా పాప కందిపోతుందేమోనని పించేది!

అంతర్గతంగా నా మనస్సెప్పుడూ భగవంతుని ఒక్కగా నొక్క వరం ప్రసాదించమని వేడుతూండేది. నా రూపంగల పాపనిగాక, అందాల రాణియైన పాప నివ్వమని ప్రార్థించేవాడిని. కరుణామయుడయిన భగవంతుడు నా ప్రార్థన మన్నించాడు. నా కోర్కెను కరుణించాడు. నా సుభద్ర గులాబీ పూవులాంటి అత్యంత సుందరమయిన ఆడ శిశువుని ప్రసవించింది. నా హృదయం సంతోషంతో పరవళ్ళు తొక్కింది. నా దృష్టంతా చిన్నారి 'సుశీ' మీదే కేంద్రీకృతమైయుండేది సుభద్రకి రోజంతా సుశీతోనే గడచిపోయేది.

కనబడిన ఆట—వస్తువులన్నీ సుశీకోసం తెచ్చేవాడిని. రకరకాల గౌన్లు లెక్క లేకుండా కొనేవాడిని ఒక రోజున పిల్ల లెక్కి ఊగే కొయ్యగుర్రం తెచ్చాను సుశీ కోసం. సుభద్ర ఆశ్చర్యపోయింది. "సంవత్సరమన్నా రాని పాప గుర్రమెలా ఊగుతుందండీ" అని ప్రశ్నించింది. నా తెలివితక్కువతనానికి నాకే నవ్వు వచ్చింది. పైకిమటుకు 'సుశీ పెద్దది కాదా ఏమిటి' అని సర్దుకున్నా!

సుశీ నెమ్మదిగా వివిధ దశలూ గడిచిపోతోంది. ప్రాకటం మానేసి, నెమ్మదిగా అడుగులు వెయ్యటం మొదలు పెట్టింది. ముమురు—రంగు గౌన్లు తొడుక్కుని ముద్దబంతి పూవులా రోజూ నే నాఫీసునించి వచ్చే సమయానికి వీధి అరుగుమీద కూర్చుని ఉండేది. నన్ను చూడగానె రెండుచేతులూ జాపి, 'నాన్న నాన్న' అంటూ మీద కురికేది. నా కా బుల్లి చేతుల్లోని ఆహ్వానం స్వర్గధామంలా తోచేది ఎత్తుకున్న తరువాత నా జేబులోని పెన్నునిచ్చేదాకా ఊరుకునేది కాదు వీపుమీద కూర్చుని గుర్రం తోలేది. రేడియో పెడితే చేతులూపుతూ డాన్సు నభినయించేది. పసి



తనంనుంచీ సుశీ చురుకయింది. చాలా పట్టుదల గలపిల్ల. అడిగింది వెంటనే ఇవ్వకపోతే మూతి బిగించు కుని, కళ్ళు తిప్పుతూ, రామములగపండులాంటి ఎర్రని బుగ్గలు పూరించి, ఒక మూలకిపోయి కాళ్ళు ముడిచిపెట్టుకుని కూర్చునేది.

సుశీ నెప్పుడూ కోప భంగిమలో చూడాలనిపించేది. దానికి నా ఎర్రని పెన్నంటే అమితమయిన సరదా. అందుకని అది చూస్తుండగానే నా పెన్ను దాచేవాడిని. దాంతో సుశీ ఆ పెన్ను పొందేవరకు ఏమూల కోపంతో కూర్చునేది. ఈవిధంగా మూడు సంవత్సరాలు పరిగెత్తుకుపోయాయి.

కాళ్ళగజ్జలు ధ్వని చేసుకుంటూ ఇల్లంతా పరుగులు తీస్తూ ఉండేది. సుశీ చిన్న రబ్బరు బొమ్మను తన [illegible] చేసేది.

ఇలా సుశీ ముచ్చట్లు ఎన్నని చెప్పమంటావు రాణీ? అలాంటివి నీవు నీ బిడ్డతో అనుభవించేటప్పుడుగానీ, వాటిలోని ఆనందాన్ని పొందలేవు.

సుశీకి నాలుగో సంవత్సరం వచ్చింది. ఒక్కక్షణం ఇంట్లో ఉండేదిగాదు. ఎప్పుడూ పక్కవాళ్ళ పిల్లల తోనో, లేక అందరూ కలిసి మా ఇంట్లో ఒక మూలగా చేరో ఏవో ఆడుతూండేవాళ్ళు. సుశీకి గులాబి రంగు గౌన్లంటే ఎంతో ఇష్టం. ఎప్పుడూ ఆ రంగు గౌన్లే తొడుగుతానని పట్టేది. మాసిపోయినవని చెప్పినా వినేదిగాదు. అందుకని నే నొకసారి మద్రాసు వెళ్ళి నప్పుడు రకరకాలవి ఒక డజను గులాబీరంగు గౌన్లు తీసుకుని వచ్చా.

ఇలా సుశీయే నా జీవితంగా మారిపోయింది రాణీ! నా ఆలోచనల్లో ఎప్పుడూ సుశీని ఏం చదివించాలి? ఎవరికిచ్చి పెండ్లి చెయ్యాలి—ఇలా సాగేవి నా ఊహలు.

రాణీ! ఆనందంగా సాగుతున్న మా జీవిత నౌక ఒక్కసారిగా సుడిగుండంలో మునిగిపోయింది. ఒకసారి నేనేదో పనిమీద పట్టణంవెళ్ళి పదిరోజులుండవల్సి వచ్చింది. వచ్చేటప్పుడు సుశీకి గౌన్లు, ఆట వస్తువులు ఎన్నెన్నో తెచ్చాను. ఇంటిముందు రిక్షాదిగి చూద్దునుగదా, తలుపు తాళంవేసి ఉంది. వాకిట్లో పడుకుని పనిమనిషి నిద్దరపోతోంది. దానిని నిద్ర లేపి, అది ఇచ్చిన తాళం చెవితో తలుపులు తెరిచి, లోపలికి వెళ్ళాను. ఇల్లంతా బోసిపోతోంది.

"అమ్మగారేం" అని దాన్నడిగా.

"అమ్మగోరండీ. వారం రోజులక్రితం సుశీ అమ్మగోరిని తీసుకుని, పెట్టె బెడ్డిం గట్టుకుని రిక్షాల్లో యెల్లారండయ్యా. ఈ తాళం సెవి మీ కియ్యమన్నారండయ్యా" అంది. ఎక్కడికి వెళ్ళారట" అన్నా. "నాకు తెలియదండయ్యా. రిక్షా బయల్దేరే ఏళ్టికి నే నొచ్చాను. తాళంసెవి అయ్య కివ్వవే, లచ్చిమీ!" అని సెప్పంగానే రిక్షా ఎల్లిపోయిందండీ" అంది లక్ష్మి.

మళీని తీసుకుని సుభద్ర ఎక్కడికి వెళ్ళిందో నా కర్థంగాలా. బహుశా ముఖ్యమయిన పెళ్ళికి ఏమయినా వెళ్ళిందేమోననిపించింది. బట్టలు మార్చు కుంటూ, టేబిలు వైపు చూశా. ఏదైనా పెండ్లి ఆహ్వాన పత్రిక కనపడుతుందేమోనని. పేపర్‌వెయిట్ క్రింద ఒక కవరు ఉంది. ఆత్రంగా విప్పి చూశా. అది సుభద్ర రాసింది!

# మాంత్రికుడు

పూజ్యులగు మీకు!

సుభద్ర క్షమాభిక్ష నర్థిస్తూ వ్రాయు లేఖ. మీ కీ ఉత్తరం పిడుగుపాటువంటి దవుతుందని నాకు తెల్సు. అయినప్పటికీ ఉదారమయిన మీ హృదయంతో నన్ను తప్పక క్షమిస్తారనే ఆశ నాకుంది. ఏ స్త్రీ కూడా చేయగూడనటువంటి పనే చేస్తున్నాను. నేను చెప్పేది సావధానంగా ఆలోచించండి. నా బాధ మీ కర్థమవుతుంది.

నాలుగు సంవత్సరాలనుంచి మీ నుంచొక ముఖ్యమయిన రహస్యమును దాచి, అడుగడుగునా దుర్భర వేదనను సహిస్తూ వచ్చాను. కానీ, నా కింక దానిని భరించే శక్తి నశించిపోయింది. ఎవరయినా కొంత కాలం ద్రోహం చెయ్యగలరు. కానీ, జీవితమంతా వంచనతోటే గడపగల ఆత్మశక్తి సామాన్యుల కెవరికీ ఉండదు.

వంట వండటం అనేది నేర్పితే వస్తుందా? అనే విషయంపై ఒక మహిళా సంఘం చర్చలు చేసి చేసి చివరికి ఇలా వాయిదా వేసింది: "అసలు వంట వండటం అనేది స్త్రీలకా, మగవాళ్లకా నేర్పవలెను" అన్నమాట ఆదిని చర్చలో లేదు గాన వాయిదా వేస్తున్నాము.

సరళ (సూర్యారావు పేట)

యౌవనోన్మాదంలోనున్న సమయంలో మీతో పరిచయం లభించింది. అప్పటివరకు పర పురుష స్నేహ మెరుగని నా మనసుకి మీతోడి స్నేహం స్వర్గ మనిపించింది. మా బీదరికాన్ని కూడా లెక్క చేయక నన్ను వివాహం చేసుకున్నారు. ఇక్కడ కాపుర మారంభించిన తరువాత కూడా నా జీవితం కొన్ని రోజులు సంతృప్తిగానే గడచిపోయింది. కానీ, సంఘం మీ అనాకారి తనాన్ని వేయి నోళ్ళతో నొక్కి చెప్పటం ప్రారంభించింది. నేను మొదటినించి సౌందర్యాన్వేషిని. కండ్లు మూసుకుపోయి, మత్తెక్కిన సమయంలో మీతో వివాహం జరిగింది.

సినిమాల కెళ్ళినప్పుడు వెనుక వాళ్ళ హాస్యాలతో నా మనసు విరిగినట్లయ్యేది. బంధువుల హేళనతో మనసు కలుక్కుమనేది. భగవాన్! నా కీ అదృష్టాన్నిచ్చిన వాడివి, దానిని నిలబెట్టుకునే శక్తి నివ్వమని దేవుణ్ణి ప్రార్థించే దాన్ని. కానీ భగవంతుడు నా ప్రార్థనని పెడ చెవిని పెట్టాడు. నాది అతి చంచలమయిన హృదయం. నాలోని లోపమల్లా అదే.

అందమయిన దంపతులని చూస్తే నా శరీరమంతా ఈర్ష్యతో నిండిపోయేది. ఆకర్షణీయమయిన యువకుల్ని చూసినప్పుడు నా మనస్సు ఉడికిపోయేది.

ఒకరోజున పక్కింటి రామమ్మగారు "అమ్మాయి నీ కడుపున కాసే కాయకి నీ పోలికలే వచ్చేటట్లుగా చెయ్యమని కోరుకోవమ్మా భగవంతుణ్ని" అన్నారు మాటలసందర్భంలో. నాకది వ్యంగ్యధోరణిలో స్ఫురించింది. మీ అనాకారితనాన్ని ఎత్తి చూపినట్లయింది. నా మనస్సంతా అసంతృప్తితో నిండిపోయింది. మీ మొహంలోకి చూడలేకపోయేదాన్ని. మిమ్మల్ని చూస్తే నా మనసు కోపంతోను, నిర్లక్ష్యంతోను విముఖత చూపించేది. నా ఈ దుఃఖానికి మీరే కారణమనిపించేది. నా ఈ అసంతృప్తి జీవితం ఆశలకోసం, అంధకారంలో పడింది.

ఇటువంటి సందిగ్ధ మానస పరిస్థితుల్లో భాస్కర్ నా జీవితంలో ప్రవేశించాడు. మీ నాన్న గారి ఆపరేషను నిమిత్తమై మీ రొకసారి నాలుగు నెలలు మద్రాసులో ఉండిపోయారు. గుర్తు ఉండే ఉంటుంది! నాకు తోడుగా మా మేనత్తనుంచి వెళ్ళిపోయారు. మీరు వెళ్ళిన నాలుగు రోజులకి భాస్కర్ మనింటికి వచ్చాడు. 'మీరున్నారా' అంటూ. నే నతనిని చూడటం అదే ప్రథమం. మీ ఆఫీసులో పని చేస్తున్నానని చెప్పాడు. అంతటి అందమయిన వాణ్ణి నే నెప్పుడూ చూడలేదేమో ననిపించింది. నవ్వుతూన్నట్లుండే అతని కళ్లల్లో వశీకరణ శక్తికి నా మనసు లొంగిపోయింది. మిమ్మల్ని గురించి అడిగాడు. మీరింకా మూడు నెల్లవరకు రారని, రోజు కాలక్షేపంకొరకు వస్తూండమని ఆహ్వానించాను. నా హావభావాల నతను పసికట్టినట్లున్నాడు. కొంటె చూపులు విసరుతూ, ముసి ముసిగా నవ్వుతూ "తప్పకుండా వస్తా" నన్నాడు. అతని చేష్టలు నన్ను మరింత రెచ్చగొట్టినాయి.

ఆనాటినుంచి మాకు రోజులు నిముషాల్లాగ గడిచిపోయాయి. దైవికంగా మా మేనత్త కూడా అప్పుడే వెళ్ళిపోయింది ఇంటిదగ్గర ఇబ్బందులవల్ల.

భాస్కర్ ఆఫీసు వేళల్లోతప్ప, మిగతా కాలమంతా ఇక్కడే గడిపేవాడు. ఇరుగు పొరుగులకి భాస్కర్ నాకు వరుసకి అన్నయ్య అని చెప్పాను. ఎవరూ మా స్నేహాన్ని శంకించినట్లు కనబడలేదు. ఈలోగా నాకు నెల తప్పిందని తెల్సుకున్నాను. భయంతో వణికిపోయాను మీ కీ సంగతి తెల్సిపోతుందేమో నని. నా అదృష్టంవల్ల మీరు అనుకున్న టైముకి ముందరే వచ్చేశారు. నా మనసు శాంతించింది. మీరు వచ్చిన తరువాత భాస్కర్ బయటనించే మాట్లాడి వెళ్ళిపోయేవాడు.

ఈవిధంగా తొమ్మిది నెలలూ గడిచిపోయాయి. సుశీ పుట్టింది. నా కళ్ళకి అదంతా భాస్కర్‌లాగే కనిపించేది. మీకేమో అది నా పోలికగా కనిపించేది. అదే విచిత్రం. మనసు కప్పుకున్న రంగునే కళ్ళు చూస్తాయి.

రోజులు గడుస్తున్నాయి. సుశీతో మీ కేర్పడిన ప్రేమ బంధానికి నా మనసు తెలియని ఆవేదన పడేది. సుశీ మీ కూతురు కాదని తేలిన క్షణంలో మీరెలాగయిపోతారో ఊహించుకున్నంతనే నా కళ్ళు నీళ్ళతో నిండిపోయేవి. మీకు చేసిన ద్రోహానికి నా

మనసులోనే కుమిలిపోయేదాన్ని. దొంగ—బ్రతుకు బ్రతుకుతున్నట్లనిపించేది. సుశీ మీ బిడ్డ కాదని, తెలిసినప్పుడు దానిపట్ల మీ ప్రవర్తన తలుచుకుని కంపించి పోయేదాన్ని. నా పాపం నన్ను శత విధాల భయపెట్ట ప్రారంభించింది. చేసేది పాపం అని తెల్సి కూడా చేసే వాళ్ళకి ఏ న్యాయస్థానమూ శిక్ష విధించలేదు. అందుకు తగినది వారి అంతరాత్మ ఒక్కటే!

నిజం చెప్పి, మిమ్మల్ని క్షమించమని వేడుకుందా మనిపించేది. కానీ, నిజం తెల్సినరోజున మీముందు నా స్థితిని ఊహించుకోలేకపోయేదాన్ని.

రోజంతా సుశీ సంరక్షణలో మునిగి నా ఆవేద నని మర్చిపోదామని ప్రయత్నించాను. కొంతవరకు మర్చిపో గలిగాను. సుశీ—ఏళ్ళు గడచినకొద్దీ నా సంర క్షణ అంతగా దానికి అవసరం లేకపోయింది. తిరిగి నా ఏకాంతం నన్ను ఆవరించింది. నా ఆలోచనలు భయంకర రూపాలు పొంది నన్ను పీడించసాగాయి.

దుర్భరమయిన ఆవేదనతో ప్రతి నిముషం ఆత్మ సంఘర్షణతో నా మనసు నలిగిపోయింది. పైకి నిండు కుండలాగా కన్పించినా, లోపల దావాగ్ని జ్వాలలు రేగినట్లుండేది. పెద్దదయిన తరువాత సుశీకి ఈ నిజం తెలిస్తే ఏమవుతుంది? అనిపించేది; తెలిసే అవకాశం లేకపోయినా. నా లోని లోపమల్లా ఇదే! చేసిన ఏ పనినీ దృఢమనస్కనై స్వీకరించలేను.

సుశీ, 'నాన్నా' అని పిలిచినప్పుడల్లా నా హృద యం రంపంతో కోసినట్లు బాధపడేది. మీ ఇద్దరి ఆటల్లోను పసిపిల్లల అమాయకత ద్యోతకమయ్యేది. రెండు పసి మనసులకి తీరని ద్రోహం చేశానని నన్ను నేనే శపించుకునేదాన్ని. ఏ విధంగానూ సుఖ శాంతులు దొరకనిచోట మనుగడ దుర్భరమౌతుంది. పరిష్కార మార్గంకోసం తపించిపోయాను.

ఈ సమయంలో భాస్కర్ దేవుడులాగా కనిపిం చాడు. మొన్న మీరు వెళ్ళినపర్నాడు ఇక్కడికి వచ్చాడు. నా హృదయంలోని వేదనంతా అతనికి విప్పి చెప్పాను. హృదయం పగిలేలా విలపించాను. భాస్కర్ నా బాధ నర్థం చేసుకున్నాడు. ఏ సంగతీ ఆలోచించి తెలియ చేస్తానన్నాడు. నిన్న ప్రొద్దుట ఒక లేఖ పంపించాడు:

సుభద్రా!

ద్రోహం చేశానని బాధపడేచోట ఉండటం నర కంతో సమానం. నీకు ద్రోహం తలపెట్టాలని నాకు ఏకోశానా లేదు. అయినప్పటికీ పరిస్థితులకి బానిస లమై, ఎదుర్కొనలేకపోయాము. నేనింతవరకు అవి వాహితుణ్ణి. పెద్దలు సంపాదించిన ఆస్తి తరగనంత లేకపోయినా, తగినంత ఉంది. నేను రాత్రంతా నీ గురించే ఆలోచించాను. నా కొక్కటేమార్గం తోస్తోంది. నామీద నమ్మకముంటే సుశీని తీసు కుని నాతో బయల్దేరు. నే నీ నిశ్చయానికి క్షణికో ద్రేకంలో రాలేదు. నీ మనశ్శాంతికి, సుశీ భవిష్య త్తుకి నాకిది వినా వేరే మార్గం స్ఫురించటంలేదు. నీ కంగీకారమయితే నే నీ రోజే ఉద్యోగానికి రాజీ నామా ఇచ్చేస్తాను. ఎవరూ గుర్తించలేని దూరానికి పోదాము. సుశీ నా బిడ్డని నాకు తెల్సు. సుశీ భవి ష్యత్తుకి నా హామీ ఇస్తున్నాను. నీ కంగీకారమయినదీ, లేనిదీ నాకు తెలియజేస్తే ముందు కార్యక్రమం చెబుతాను. ఇందుల్లో బలవంతమేమీలేదు.

ఇట్లు,
భాస్కర్.

నమ్మకంగా ఉండి ద్రోహం చేసిందని శపిస్తు న్నారా? లేదు! మీ మనసు నాకు తెలుసు. మీరెప్పుడూ నా సుఖ శాంతులనే కాంక్షించారు. నేనూ, దాని కోసమే వెదుకుతూ వెడుతున్నాను.

సుశీని ఆశీర్వదించండి. మీ జీవితానికి కిదొక ముప్పు నా మూలంగా ఏర్పడినదని శపిస్తున్నారా? ఏం చెయ్యను? నా కింతకంటె మార్గం కనుపించటం లేదు.

ఏమిటో! ఈ ఇంటినుంచి శాశ్వతంగా వెళ్ళి పోవాలన్నా, కన్నులు చెమరుస్తున్నాయి. మీమీది

ఇద్దరు వ్యక్తులు ఘోరంగా పోట్లాడుకుంటున్నారు రైలు బండిలో వెడుతూండగా. తోవలో గండిపడి రైలు ఆగిపోయింది. అందుచేత రైల్లోని వాళ్ళిద్దరి పోట్లాట జనం వింటున్నారు. "మనవాళ్ళు చంద్రలోకంలోకి వెళ్ళడం కల్ల. ఆపని అమెరికా వాడే చేస్తాడు" అన్నాడు ఒకడు. "కాదు రష్యావాడు చేస్తాడు" అన్నాడు రెండోవాడు.

"అమెరికా వాడు" చేస్తాడు.

"కాదు రష్యా వాడు."

"కాదు అమెరికా."

"కాదు రష్యా." సాగుతోంది వాగ్యుద్ధం జనం విసిగిపోయారు.

"ఇది ఇండియా! మళ్ళీ రష్యా అని, అమెరికా అని అన్నారో క్రింద పారేస్తాం. చంద్రమండలం కాదు నభోమండలానికి" అన్నాడో మీసాలాయన. ఇద్దరూ గప్ చిప్ అయిపోయారు. రైలుకూడా వెనక్కి నడిచి బయలు దేరిన చోటికే చేరింది.

నాగ్ బాబ్ జీ.

ప్రేమవల్లనంటారా? ఉంటే ఇంత ద్రోహం చేస్తానా చెప్పండి. అదిగో! ఏడుస్తున్నారా? నన్ను మర్చిపొండి. నా మాట వింటారుకదూ? మనసు పాడుచేసుకోకండి. వెళ్ళిపోతూ ఈ నీతులన్నీ ఎందు కంటున్నారా? ఏం చెయ్యను? ఈ ఐదేళ్ళ సాహచర్యం మర్చిపోలేకుండా ఉన్నాను.

నా తప్పులన్నీ క్షమించమని మనసారా వేడు కుంటున్నాను. ఈ దౌర్భాగ్యురాలికి ఈ ఒక్క కోరిక మంజూరు చేయండి.

ఆఖరుసారిగా మీ చరణ పద్మములకి నా న మస్కారములు.

ఇట్లు
మీ అని చెప్పుకోలేని
సుభద్ర

రాణీ! ఆ లేఖ చూసేటప్పటికి నా మనసు ఆలో చనా రహితమయింది. అలా నిశ్చలంగా ఎంతసేపు కూర్చుండిపోయానో నాకే తెలియదు. ఇది కలా? నిజమా? అనిపించింది. శరీరమంతంతా బరువెక్కి పోయినట్లయింది. ఏడుద్దామన్నా మొద్దుబారిన కళ్ళనుండి ఒక్క నీటి బొట్టున్నా రాలేదు. కళ్ళు మూసుకుని అలా కుర్చీకి చేరబడిపోయాను. ఆలో చన కేమీ లేదనిపించింది.

రాణీ! బహుశా అత్యంత సంతోష సమయంలో గానీ, అతి విషాద పరిస్థితుల్లోగానీ మనసుకేమీ తట్ట వనుకుంటాను.

రాత్రి ఎలా గడిచిందో తెలియదు. మొద్దుబారిన మెదడు పనిమనిషి పిలుపుతో ఈ లోకంలోకి వచ్చింది. అదేంటి బాబుగారూ! తలుపులన్నీ అట్లా తీసి ఉంచేరు. ఎవరన్నా జొరబడితే" అంటోంది. నాకు నవ్వు వచ్చింది. నాదనుకున్నదంతా సుభద్రే తీసుకు వెళ్ళిపోయింది.

రాత్రి జరిగిందంతా కలా, నిజమా అనే సందేహం కలగ సాగింది. నిజానికి సాక్షిగా సుభద్ర ఉత్తరం మంచంమీద రెపరెపలాడ్తోంది. ఒక్కసారిగా సుశీ గుర్తుకు వచ్చింది. మైకం వదిలినట్లయింది.

"భగవాన్! సుశీ నా బిడ్డకాదా? ఇన్నాటిదాకా నా కత్యంత ప్రియమయిన నా బిడ్డ ఈరోజు పరా యిద్దై పోయిందా? ఈ మాట ఎవరు నమ్ముతారు? తండ్రీ! ఇంతకంటె భయంకరమయిన శిక్ష నీకు వేరేమీ దొరకలేదా?

సుశీ! ఇంక నన్ను నాన్నా అని పిలవదా? అబ్బ! ఈ చిత్రవధకంటె ఒక్కసారిగా మరణం వస్తే ఎంత హాయి! సుభద్రా? నీ కిది న్యాయమేనా? నాకూ నాబిడ్డకీ కాకుండా చేస్తావా? ఎందుకింత కఠోరశిక్ష విధించావు? నా ఆనాకారి తనానికి నేనేం చెయ్యను? నీకు కొంచెం కూడా జాలి లేదా? నా సుశీనన్నా ఎందుకు వదిలి వెళ్ళలేకపోయావు! అది నాన్నా అని పిలుస్తే ఎవరు పలుకుతారు? నన్నింక చిట్టి చేతుల్తో ఎవరు కౌగలించుకుంటారు? సుశీ? నువ్వు నన్నింక ఏమీ కావాలని అడగవా? ఇంక నా దగ్గరకు రావా? వెళ్ళిపోయావా? సుశీ! నన్నింక మర్చి పోతావా? అబ్బ! నే నా మాటలంటే భరించలేను. సుశీ! నువ్వు ఎవరి బిడ్డవయినా నా సుశీవే! ఎవ్వరూ కాదనలేరు. రా! సుశీ.....రా రా. వస్తున్నావా......

కళ్ళు తెరవగానే మొహంమీదకి వంగి చూస్తున్న సుశీ కనపడింది. ఒక్కసారి గట్టిగా కౌగలించు కున్నా. నా సుశీ మొహమంతా ముద్దులతో నింపేశా. అంతే.....చెంపలు చెళ్ళు చెళ్ళున మోగాయి. మనసు పూర్తిగా ఈ లోకంలో పడింది. ఎదురుగా వగ రుస్తూ, భద్రకాళిలా మా పనిమనిషి నిలబడి ఉంది.

నాకు ఒక్కసారిగా చైతన్యం కలిగింది. చూశావా రాణీ! భ్రాంతిలో పడి ఎటువంటి పని చేశానో! జీవితం క్షణాల్లో ఎలా మారిపోతుందో! క్షణ భంగురమయిన ఈ జీవితానికే ఎంత బాధ పడతాం? లక్ష్మి ముందర నా మంచితనమంతా ఒక్క క్షణంలో మాసిపోయింది. అది ఏడుస్తూ వెళ్ళిపోయింది. దాని కేమీ సహా



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.**


# మాంత్రికుడు

ధానంచెప్పి, సరిదిద్దుకోవాలనిపించలేదు. నా ... స్పెందుకూ కొరగానిదైపోయింది. విభ్రాంతిగా చూస్తూ ఉండిపోయా!

రోజులు గడిచిపోతున్నాయి. ఏ ఒక్కరికోసం కాలం ఆగదుకదా! విషయం నెమ్మదిగా అందరకు తెల్సిపోయింది. ధైర్యంచెప్పేవారు కొందరు, జాలి కనబర్చేవారు కొంతమంది, పరిహసించేవారు, నవ్వేవారు, సలహా చెప్పేవారు, వీరందరితోనూ విసిగిపోయాను. నా నుండి అందరూ దూరమయ్యారు. తిరిగి ఏకాకినయ్యాను.

ఈ సమయంలోనే వారం రోజులు హెచ్చు తగ్గుల్లో మా అమ్మా, నాన్నా స్వర్గస్థులయ్యారు. రాణీ! ఇటువంటి పరిస్థితులుచూసే సామెతలు పుడుతూ ఉంటాయి.

సూర్యుడు ఉదయిస్తున్నాడు. అస్తమిస్తున్నాడు. రోజు కో యుగంగా గడుస్తోంది. ఏ పనీ చెయ్యాలనిపించక, చెయ్యలేక మానసికంగా మృతుడినయ్యాను. ఎప్పుడూ సుశీ మొహమే నా కళ్ళముందు కనబడేది. ఒక్కొక్కసారి భాస్కర్‌ని, సుభద్రని చిత్రవధ చెయ్యాలనిపించేది.

పోయేవాళ్ళు మొదటిలోనే పోక, నా ఈ ప్రేమ బంధాన్ని ఎందుకు పెరగనిచ్చారు అనుకునేవాడిని. ఏమీ చేతగాని, చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఎక్కడున్నా, నా సుశీ సుఖంగా ఉండాలని ప్రార్థించేవాడిని.

రాణీ! ఈ స్థితిలో పేదవానికి పెన్నిధిలాగా నువు కన్పించావు. మొదటిరోజు పరధ్యాన్నంగా ఎటో చూస్తున్న నాకు నిన్ను చూడంగానే సుశీ ఏమోననిపించింది. పోయిన సంపద తిరిగి లభించినట్లు మనసు సంతోషపడింది. నిన్ను ఒక్కసారిగా ఎత్తుకోవాలని నీవైపు రాబోయాను. రాణీ! విధి అభాగ్యుని ఎక్కడకు వెళ్ళినా వెంట తరుముతూనే ఉంటుంది. నన్ను చూసి భయపడటం స్పష్టంగా గుర్తించాను. నా గుండెల్లో శూలాలు గుచ్చినట్లయింది.

భగవాన్! నా రూపుతో నా భార్యకి ఏహ్యత కలిగించావు. నా సుశీని దూరం చేశావు! ఇంక ఏ ప్రాణినీ దగ్గరకి రానివ్వవా? నన్నెందుకిలా సజీవ సమాధి చేస్తావు' అని నా మనసు రోదించింది. నువు పరుగు పెడుతూ వెళ్ళిపోయావు నా క్షణికోత్సాహం నశించిపోయింది.

రాణీ! మా ఇంటిదగ్గర చాలామంది సుశీ వయసు వాళ్ళు నా దగ్గర చనువుగానే ఉండేవాళ్ళు. కానీ, నాకు వాళ్ళల్లో ఏ ఒక్కళ్ళల్లోనూ సుశీ కన్పించేది కాదు. నిన్ను చూడగానే సుశీ నా దగ్గరకు తిరిగి వచ్చినట్లనిపించింది. ఇది ఎందువల్లనంటావు రాణీ! బహుశా పూర్వజన్మ ఋణానుబంధమేమో!

నాకు తెలుసు రాణీ! నువు నన్నుచూసి భయపడినా, నీ దృష్టులు రోజూ మా ఇంటిముందర వెతుకుతుండేవి. నా కోసమేకదూ రాణీ! అవును. నిశ్చయంగా నీ చిన్నారి హృదయంలో నాకు కొంత చోటుంది. అది నా మనస్సు మొదటిలోనే గ్రహిం


## బాధగా అసహ్యంగా వుండే గజ్జినుంచి త్వరగా బయటపడండి.

గజ్జి అంటువ్యాధి. అది మీ కుటుంబంలోని యితరులకు వ్యాపించకుండా వుండేందుకు ముందుగానే. మీరు అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును వాడి త్వరగా, పూర్తిగా ఉపశమనం పొందండి. మళ్లీ ఆ అంటువ్యాధి తల యెత్తకుండా వుండాలంటే, మీరు తగిన జాగ్రత్త తీసుకోవడం అవసరం.

అమృతాంజన్ డెర్మల్ ఆయింటుమెంటు డిబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది తామరకూ, పాసినకాళ్లకూ కూడా పనికివస్తుంది.



## అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్‌చర్చి రోడ్డు, మద్రాసు-4

బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

JWT AM/D/1740

చింది. నా రూపం నీ అభిప్రాయాన్ని వెలువర్చటానికి అడ్డుపడిందికదూ రాణీ!

నిన్ను చూసిన ప్రతిసారీ ఒక్కతడవ గాఢంగా హృదయానికి హత్తుకొని నిన్ను నేను మర్చిపోవాలని ంచేది. కానీ, అంత పని చేస్తే ఇటునించి వెళ్ళటమే ానేస్తావేమోననే భయంతో నన్ను నేను విగ్ర ాంచుకున్నాను. కానీ రాణీ ! రోజు రోజుకీ నా ోర్కె బలీయం కాసాగింది. ప్రతిక్షణము నువ్వే ళ్ళముందు కన్పించేదానివి. నా మశీ ఖాళీ చేసిన ్థానాన్ని నువ్వాక్రమించావు.

అందువలననే రకరకాలయిన ఆట—వస్తువు ుతో నిన్నాకర్షించటానికి ప్రయత్నించాను. వింత ంత వస్తువుల మోజులోనైనా భయపడకుండా ా దరికి వస్తావేమోనని ఆశించాను. నా ఆశ నిష్ఫల మయింది. ఆశతో కూడిన నీ చూపులు నన్ను చూసి ిరాశపడేవి.

రాణీ! ఆ దినం నువ్వు బెలూన్లవంక చూస్తూ పడిపోయావుకదూ? నీకు తగిలిన దెబ్బ నా హృద యానికి గాయం చేసింది. లేవతీద్దామని వస్తుంటే నువ్వు చూసిన చూపుల్ని నేను మర్చిపోగలనా రాణీ! ిత్తహారిక్షణ అని స్త్రీని ఎందుకన్నారో నా కారోజు తెల్సింది. నువు రావద్దన్నట్లు తలూపుతుంటే నా హృదయం ముక్కలైంది. పడిన పాపని లేవతీయ టానికి కూడా అసమర్థుణ్ణి చేశావా తండ్రీ అని విలపించాను.

రాణీ! నీ తలనిండా గులాబీలు తురిమి, నీ ముంగు రులు సవరిస్తూ, నీ పాలబుగ్గల్ని గాఢంగా ముద్దు పెట్టుకోవాలని మనస్సు తహతహలాడేది. కానీ, నా అసమర్థతని పెరటిలోని గులాబీలు పరిహసించేవి. ఆదరించేవారులేక అవి అలా చెట్టునే పడిలిపోయేవి.

ఇలా మూడు నెలలు గడిచిపోయాయి. ఆరోజు ఆఖరుగదూ రాణీ నువ్వా త్రోవమ్మట వెళ్ళటము! అవును. ఆరోజు—మశీ కిష్టమయిన గులాబీరంగు గౌను ధరించి, రెండు జడల్లోనూ గులాబీదండ పెట్టుకుని నుదుట ఎర్రని బొట్టుతో అమాయక మైన కాటుక కళ్ళతో భుజాన సంచితో బడికి వెడుతుంటే, "పెళ్ళికూతురులా ఉంది" అనుకున్నాను నిన్నల్లంత దూరంలోచూసి. నా మశీ పుట్టినరోజు పండుగనాడు అచ్చు అలాగే తయారయ్యేది. రాణీ! ఆ రూపంలో నిన్నొక్కసారి ఎత్తుకోవాలనిపించింది. నాలో పొంగిపోయే ప్రేమ ప్రవాహాన్ని ఆపుకోలేక పోయాను. అక్కడికీ చేతులుజాపి నిన్నాహ్వానించాను. నువ్వు కొంటె చూపులు చూస్తూ, నవ్వుతూ రానన్న ట్లు తలూపుతుంటే నా హృదయాన్నరికట్టలేక పోయాను. అంత ముద్దు వచ్చావు రాణీ ఆరోజు నువ్వు. ఒక్కసారిగా నా చేతుల్లోకి తీసుకుని ముద్దు లతో నింపేశా. నా జీవితం సంతృప్తితో నిండి నట్లనిపించిం దా క్షణంలో. ఈ నిర్భాగ్యుడు అంత కంటె ఎక్కువ ఎలా ఆశించగలడు రాణీ!

కానీ నా సంతోషమంతా ఒక్క క్షణంలో భగ్న మయింది. నువ్వు "మాంత్రికుడు", "భయం" అంటూ కలవరించి స్పృహ కోల్పోయావు. నా హృదయం ఒక్కసారిగా ఆగిపోయింది. నా మూలంగా ఈ చిన్నారిపాపకి కూడా కష్టం తెచ్చిపెట్టానే అని విలపించాను. ఏం చెయ్యాలో పాలుపోలేదు. నిన్నలాగే చేతులమీదుంచుకుని పరుగుపెడుతూ మీ ఇంటికి తీసుకువచ్చాను.

బయట మీ నాన్నగారు కూర్చుని ఉన్నారు. నా చేతుల్లో నిన్ను చూడంగానే ఆయన అమితమయిన ఖంగారు పడిపోయారు. నిన్ను మంచంమీద పడుకో బెట్టి, మొహాన నీళ్ళు చిలకరించి విసరసాగారు. మీ అమ్మగారు బయటకొచ్చి, "ఏమయిందండీ? మీ రెవరు?" అని అడిగారు ఆదుర్దాగా. నే నెవర్నని చెప్పను రాణీ! నే నెవర్నయినా తన బిడ్డకి హాని కలి గించిన నన్నామె క్షమించదనిపించింది. నెమ్మదిగా తలవంచుకుని జరిగిన సంగతి చెప్పాను. "చూడండీ! పిల్లలు ఒక్కసారిగా భయపడితే వాళ్ళ ప్రాణానికే అపాయం వస్తుంది. మీరంటే దానికి భయమని తెల్సుకదా? అలాంటప్పుడు దాన్ని ఎందుకంతగా జడిపించారు? అయినా పిల్లలుంటే ఇలాంటివన్నీ తెలుస్తాయిగానీ, ఉట్టివాళ్ళకేం తెలుస్తాయి" అనేసి, ఆమె కళ్ళు వత్తుకుంటూ గిరుక్కున ఇంట్లోకి వెళ్ళిపోయారు.

రాణీ! నే నామెకి ఏమని చెప్పగలను? అవును పిల్లలుంటే అలాంటివి తెలుస్తాయి. నాదనుకున్న నా

> వెనుకటికి వాటికన్ పోపు మందిరంలో తోటలోని తిరుగు తున్నాడు ఆ యిరుగు పొరుగు యిళ్ళల్లోని వాళ్ళగుపించకుండా గోడకడుతున్నామన్నారు అధి కారులు. "ఏం నేనంత అమర్యా దస్తున్నన్న" కొన్నారా? అన్నారు పోపుగారు.

మశియే నాది కాకపోయింది. ఇంక నాకు పిల్లలెవ్వరు? ఆమె చాలా మృదువుగా మందలించారనుకున్నాను. మీ నాన్నగారు బయటకి వచ్చారు. "ఎలాఉందని" అడిగాను. ఒక్కక్షణం నా వంక చూశారు. ఆ చూపులో చిత్ర విచిత్రాలయిన భావాలున్నట్లు కన్పడింది. "ఇప్పుడే కళ్ళు తెరిచింది" అన్నారు. ఒక్కసారి తేలిగ్గా ఊపిరి పీల్చాను.

లోని కొకసారి తొంగిచూశాను నీవు మీ అమ్మ గారివంక చూస్తున్నావు. వెనకకి తిరిగి నెమ్మదిగా "క్షమించండి" అనేసి తలవంచుకుని వెళ్ళిపోయాను. అడుగులు భా తోచాయి.

ఆ తరువాత నిన్నెప్పుడూ ఆ దోవమ్మట రోజూ కళ్ళు కాయలు కాచేలా చూసే ఇంక నువ్వావైపుకు రావని తోచి మీ ఇంటి పరిసరాల్లో దూరంగా నుంచుని నీ కోసం వెదికే వాడిని. నువ్వొకసారి కనపడగానే సంతృప్తి చెందిన హృదయంతో ఇంటికి వెళ్ళిపోయేవాడిని. కానీ, విధి నా ఈ అదృష్టానికి కూడా ఈర్ష్యపడింది.

ఒకరోజున మీ ఇంటి ఎదురుగాఉన్న ఇంటి వాకిలిముందు నిలబడిఉన్నా. మీ నాన్నగారటు వస్తూ, నన్ను చూసినట్లున్నారు. నే నాయనను గమనించలేదు. నా దృష్టి నీకోసం వెదుకుతోంది. వెనకాలగా వచ్చి భుజంమీద చెయ్యివేసి "మీరా?" అన్నారు. ఆయన కనుబొమ్మలు ముడిపడి ఉన్నాయి. నా కా పదంలో "మళ్ళీ ఎందుకు వచ్చావు" అన్నట్లు వినపడింది. ఆయనింకేమీ మట్లాడకుండా తీవ్రంగా ఒక చూపు చూసి వెళ్ళిపోయారు. నాకు దొంగ తనం చేసినట్లనిపించింది.

అటుపైని ఆ పరిసరాల ఛాయలకి కూడా రాలేక పోయాను. రాణీ! ఎంతటి ఆరోగ్యవంతులయినా నిద్రాహారాల్లేకపోతే ఎంతకాలమని ఉంటారు రాణీ! ప్రస్తుతం లేవలేని పరిస్థితుల్లో ఉండిపోయాను. పావం అంతా పని మనిషే చూస్తోంది. దానికి నా బరువింకా ఎన్ని రోజులో తెలియటంలేదు.

రాణీ! నా కథ విన్నావు కదూ! ఈ అభాగ్యుడు జీవి తంలో అన్ని విధాల వచించబడ్డాడు. తన పొమ్ము పరులపాలవగా, పరుల సొత్తుకోసం పాటుపడిన ప్రేమోపహతుడిని. నా కీ జీవితంలో ఇంకా ఒక్కగా నొక్క కోరిక మిగిలి ఉంది. రాణీ! మరణించేలోగా ఒక్కసారి నిన్ను చూడాలి. నా కా అదృష్టం కలుగు తుందో లేదో చెప్పలేను. మరొక్క కోరిక రాణీ! నా మశీకి అత్యంత ప్రియమయిన నా పెన్ను నీ కివ్వాలనుంది. స్వీకరించవా రాణీ? నా ఈ ఒక్క ముద్దు చెల్లించు.

రాణీ! ఎప్పుడయినా నీ ప్రియాతి ప్రియ మయిన బిడ్డ ఈ పెన్ను ఇవ్వమని అడిగితే ఇవ్వకేం? ఇచ్చేస్తే నన్ను మర్చిపోతావేమో"

పితృప్రేమనుంచి వంచితుడయిన ఈ అభాగ్య జీవిని మర్చిపోకు రాణీ. నా ఈ గాథ నీకు గుర్తు వచ్చి నప్పుడు ఒక్క కన్నీటిబొట్టు విడు. దానికే నా ఆత్మ ఏ లోకంలోనున్నా ఎనలేని సంతోషం పొందుతుంది.

రాణీ! నువ్వు విద్యావతివై, శీలవతివై, పెండ్లి కొమార్తెవై, గృహిణివై, తల్లివై, బిడ్డలతో, సకల సంపదలతో పదికాలాలు వర్ధిల్లాలని నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నాను. నా కోర్కె తప్ప కుండా సఫలమవుతుంది. భగవంతుడు నీకు తోడు నీడగా ఉంటాడు. ఈ అభాగ్యుని మర్చిపోకు.

ఇట్లు,

జీవితంలో ఎవరి ప్రేమనీ పొందలేని ఒకానొక

వ్యథిత హృదయుడు నీ మాంత్రికుడు.

* * *

'రాణీ' అన్న పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాను. ఆలోచన్లు ఆగిపోయాయి. ఎదురుగుండా వారు సోఫాలో కూర్చుని బూట్లు విప్పుకుంటున్నారు.

"ఏమిటి రాణీ! మశీ నీమీద రిపోర్టు చేస్తోంది. అదేదో పెన్నడిగితే ఇవ్వనన్నావుటగా" అంటూ తలెత్తారు. బుంగమూతి పెట్టుకుని మశీ పక్కనే నుంచుంది.

నా మొహంవేపు చూస్తూనే 'అదేమిటి, అలా ఉన్నావు? ఒంట్లో బాగా లేదా" అంటూ దగ్గరగా వచ్చారు. హఠాత్తుగా ఆయన దృష్టి పరుపుమీది ఎర్రని పెన్‌మీద పడింది. నావైపు ఒక్కక్షణం జాలిగా చూసి వెనక్కి తిరిగారు.

"చూడు మశీ! ఈ పెన్ను ఇప్పుడు అవుట్ ఆఫ్ ఫ్యాషనమ్మా. రా,మనం కొత్త పెన్ను కొనుక్కుందాం' అంటూ మశీని వెంటబెట్టుకుని వెళ్ళిపోయారు. ★